# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 253 పేజీలు - 6 ఆదివారం 04 ఆగస్టు 2024



**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## మిగులు ఆహారం ఉన్న దేశంగా ఇండియా: పిఎం మోడీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు03:**ప్రధాని మోడీ ఇండియా మిగులు ఆహారం ఉన్న దేశమని, ప్రపంచ ఆహార భద్రత, ప్రపంచ పోషకాహార భద్రత కోసం కృషి చేస్తున్న దేశం అని అన్నారు. ఢిల్లీలో వ్యవసాయ ఆర్థికవేత్తల 32వ అంతర్జాతీయ సదస్సు(ICAE)ను ఆయన నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందన్నారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, రైతుల జీవితాలను బాగుపరచడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. చిరుధాన్యాలు, పాలు, పప్పులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో భారత్ అగ్రదేశంగా ఉందన్నారు. దేశం వ్యవసాయ రంగంలో డిజిటల్ టెక్నాలజీని ఉపయోగిస్తుందన్నారు. కిసాన్ సమ్మాన్ కింద ఒక్క క్లిక్ తో పది కోట్ల రైతుల ఖాతాలోకి నిధులు జమా అవుతున్నాయన్నారు.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లు పాల్గొన్నారు.



## అమెరికా పర్యటనకు సిఎం రేవంత్

- మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం
- పదిరోజుల పాటు పలు దిగ్గజ కంపెనీలతో చర్చలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్3:** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ నెల 4 నుంచి 11 వరకు జరగనున్న అమెరికా, దక్షిణ కొరియా పర్యటనకు సంబంధించి సమావేశాలు, కార్యక్రమాల ప్రణాళికను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శనివారం సచివాయంలో సమీక్షించారు. ఈ పర్యటనకు సిఎం రేవంత్ రెడ్డి తో కలిసి ఒక బృందం శనివారం ఉదయం బయలు దేరి వెళ్లగా మంత్రి శ్రీధర్ తో కలిసి మరి కొందరు అధికారుల బృందం ఆదివారం నాడు అమెరికాకు బయలుదేరుతుంది. పెట్టుబడులను ఆకర్షించడం ప్రధాన లక్ష్యంగా ఈ రెండు దేశాల్లో పర్యటనలు జరగుతాయి. ఈ సందర్భంగా ఐటీ, హెల్త్ కేర్ / లైఫ్ సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్, తదతర రంగాలకు సంబంధించి రూ.16,000 కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చే ఒప్పందాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ఈ ప్రతిష్టాత్మక ఒప్పందాలు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి గణనీయ ప్రోత్సాహాన్ని అందిస్తాయని మంత్రి శ్రీధర్ బాబు సమీక్షా సమావేశంలో అన్నారు. నూతన ఆవిష్కరణలు, పెట్టుబడుల ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం పటిష్ట ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. వ్యాపార, పారిశ్రామిక పెట్టుడులకు అనుకూల వాతావరణాన్ని పెంపొందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మక కార్యక్రమాలు తెలంగాణాను ప్రధాన గమ్య స్థానంగా నిలబెడుతున్నాయని శ్రీధర్ బాబు వెల్లడించారు. అమెరికా, దక్షిణ కొరియా పర్యటన ఇప్పటికే ఉన్న భాగస్వామ్యాలను పటిష్టపర్చడమే కాకుండా కొత్తగా పలు సంస్థలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ముందుకు వస్తాయని మంత్రి తెలిపారు. నూతన పెట్టుబడుల వల్ల రాష్ట్రంలో వేలాది కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. శ్రీధర్ బాబు మార్గదర్శకంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమల అధికారుల బృందం గత ఆరునెలలగా పలు ఒప్పందాలు చేసుకుంది. వీటిని ప్రస్తుత పర్యటనలో వీటిని అధికారికంగా ప్రకటిస్తారు.

## అసెంబ్లీలో బిఆర్ఎస్ గొంతు నొక్కారు

- చర్చలకు అవకాశం లేకుండా చేశారు
- కెసిఆర్‌ను తిట్టేందుకు సభను నడిపారు
- మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు



**తొలి అక్షరం/జయశంకర్ భూపాలపల్లి,ఆగస్ట్3:** అసెంబ్లీలో బీర్ఎస్ గొంతు నొక్కారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను తిట్టుడు.. గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడించిందని అన్నారు. అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. కళ్లున్న కబోధి రేవంత్ రెడ్డి అని విమర్శించారు.జీరో అవర్ మొత్తం ఎత్తివేశారని, ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సభలో చర్చలకు అవకాశం ఇవ్వలేదని.. ప్రజా సమస్యలపై మాట్లాడదామంటే మైకులు కట్టేశారని.. ఇదేంటని అడిగితే మార్షల్స్‌తో బయటకు తరలించారని మండిపడ్డారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను తిట్టడానికే అసెంబ్లీని వినియోగించు కున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఏడు నెలల్లోనే రేవంత్ రెడ్డి వికృతరూపం బయటపడిందని విమర్శించారు. రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు.. నియంతృత్వ పాలన అని ఎద్దేవా చేశారు. ఇంత అధ్వాన్నంగా సభ ఎప్పుడూ జరగలేదని అక్బరుద్దీన్ కూడా అన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ మిత్రపక్షమని చెబుతున్న ఎంఐఎం కూడా కాంగ్రెస్ తీరును తప్పుబట్టిందని తెలిపారు. రేవంత్ సభా నాయకుడిగా కాకుండా అటవిక రాజులా వ్యవహరించారని అన్నారు. సీఎం ఇష్టారాజ్యంగా సభను తప్పుడు దోవ పట్టించారని విమర్శించారు. ఏ చర్చపై కూడా పూర్తిగా మాట్లాడనివ్వలేదని అన్నారు. హామీలను అమలు చేయడమే లక్ష్యంగా తాము మాట్లాడామని తెలిపారు. రాష్ట్ర బ్జడెట్‌లో ఆరు గ్యారంటీలు, 420 హామీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలైనా వంద రోజుల్లో అమలుచేస్తామన్న హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అబద్ధాలు చెప్పారని అన్నారు.తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎక్కడైనా ఉద్యోగాలు భర్తీ చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులను ఎంపిక చేస్తే.. ఈ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఒప్పందంలో వ్యవసాయ మోటార్లకు మినహాయింపు ఉందని అన్నారు. ఆ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తొక్కిపెట్టి తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అబద్దాల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ బుక్ రికార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

## పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన



**తొలి అక్షరం/జయశంకర్ భూపాలపల్లి,ఆగస్ట్3:** పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడించారు.శనివారం భూపాలపల్లి జిల్లాలో

వివరాలు 2లో

- రైతులను రాజులను చేయాలన్నదే సంకల్పం
- రుణమాఫీ, రైతుభరోసాతో వారికి అండగా నిలిచాం
- ఇందిరమ్మ ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం
- కాంగ్రెస్ పాలనను చూసి తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్
- కాళేశ్వరం కుంగినా కించిత్ పశ్చాత్తాపం లేని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు కూడా నీరివ్వని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రుల శంకుస్థాపన

## ఎస్సీ వర్గీకరణ కేసు సుప్రీంలో అనుమతి

- సుప్రీం మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వి రమణ చొరవ
- కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ మాదిగ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు03:** మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణతో ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ శనివారం భేటీ అయ్యారు. ఎన్వీ రమణ సీజేఐగా ఉన్నప్పుడు సుప్రీంలో ఎస్సీ వర్గీకరణ కేసు విచారణ జరిగింది. పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన కేసును విచారణకు అనుమతించి సీజేఐగా ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి ఎన్వీ రమణ పంపించారు. ఎస్సీ వర్గీకరణ కేసును సుప్రీంకోర్టులో అనుమతించినందుకు మాజీ సీజేఐను కలిసి మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మంద కృష్ణ మాదిగ బృందాన్ని ఈ సందర్భంగా మాజీ సీజేఐ ఎన్వీ రమణ అభినందించారు. కాగా... ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఆగస్టు 1న సుప్రీం కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణను రాష్ట్రాలు చేయొచ్చని తెలిపింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు,ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది. 6:1తో సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించారు. ఈ 30 ఏళ్ల పోరాటంలో అమరులయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిడ్డలకు ఈ విజయం అంకితం చేస్తున్నామన్నారు. ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయని.. కొంతమంది వెన్నుపోటు పొడిచారన్నారు. సమాజం యావత్తు మాదిగల వైపు నిలబడిందన్నారు. ఎన్నో రాజకీయ పార్టీలు, వ్యక్తులు తమ వైపు నిలబడ్డారన్నారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం తమ వైపు నిలబడ్డ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో పెద్దలు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల వైపు, పేద వర్గాలవైపు న్యాయం నిలబడిందన్నారు. ప్రధాన న్యాయమూర్తులతో పాటు, ఇతర న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలబడ్డ ప్రధాని మోడీ, అమిత్ షా, భుజాన వేసుకుని తమవైపు ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు ధన్యవాదాలు చెప్పారు. సుప్రీంకోర్టు తాజా తీర్పును తెలుగు రాష్టాల్లో విద్యా, ఉద్యోగ నియామకాల్లో అమలు చేయాలన్నారు. ప్రభుత్వాల దగ్గర ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు ఉన్నాయి కాబట్టి ప్రస్తుతం ఉన్న ఉద్యోగ నియామకాల్లో కూడా అమలు చెయ్యాలని కోరారు. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని... ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీ-నోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు.



# మూడు నెలల్లోగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి

- నిబంధనలకు లోబడి దరఖాస్తుల క్రమబద్ధీకరణ
- నాలుగేళ్లేగా దరఖాస్తుదారులు ఎదురుచూపులు
- కలెక్టర్లను ఆదేశించిన రెవెన్యూమంత్రి పొంగులేటి



తొలి అక్షరం/జయశంకర్ భూపాలపల్లి,ఆగస్ట్3:తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) పక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం భూపాలపల్లి పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అక్కడి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని సూచించిన మంత్రి.. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తీసుకుంది. అప్పట్లో 25.70లక్షలు రాగా అందులో హెచ్ఎండీఏ పరిధిలో 3.58లక్షలు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి పరిధిలో 1.35లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దరఖాస్తుదారులు నాలుగేళ్లేగా ఎదురు చూస్తున్నారని, వీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న మంత్రి.. దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చే ఎల్ఆర్ఎస్‌ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్‌లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీలు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార పక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు తక్షణమే శిక్షణ చేపట్టాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను వెంటనే చేపట్టాలని, జిల్లా కలెక్టర్‌లు ఈ పక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లే అవుట్ల క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించిన లే అవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఆమోదించిన లేఅవుట్ యజమానులు, ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సహాయపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## సిఎం రేవంత్‌తో ఆనంద్ మహింద్రా భేటీ



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్3:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో మహీంద్ర గ్రూపు చైర్మన్ ఆనంద మహీంద్ర సమావేశమయ్యారు. తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేయబోయే స్కిల్ యూనివర్శిటీలో ఆటోమేటివ్ విభాగాన్ని తీసుకోనున్నట్లు ఆయన తెలియజేశారు. జూబ్లీహిల్స్‌లో సీఎం నివాసంలో ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడుల విషయంపై కూడా ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి. స్కిల్ వర్ఇసటిలో భాగం కానున్నట్లు ఆనంద్ మహింద్రా తెలిపారు.

## 317 జీవోపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్3: 317 జీవోపై కేబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సమావేశమైంది. కమిటీ సభ్యుడు, మంత్రి శ్రీధర్‌బాబు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో 317 జీవోపై స్థానికతకు సంబంధించి రెండు రకాల ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖ కేబినెట్ సబ్ కమిటీ ముందు ప్రతిపాదించింది.ఈ అంశాలను సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి తుది నివేదికను సబ్ కమిటీకి సమర్పించాలని ఆదేశించింది. అలాగే, జీవో46కు సంబంధించిన అంశాలపై న్యాయ నిపుణులతో చర్చించింది. సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి మహేశ్ దత్ ఎక్కా, రిటైర్డ్ ఐఏఎస్‌లు శివశంకర్, బుసాని వెంకటేశ్వరరావు, సబ్ కమిటీ కన్‌స్టలెంట్, జాయింట్ సెక్రెటరీ సర్వీసెస్ జి సునీత దేవి, సహాయ కార్యదర్శి మల్లికార్జున్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ వస్తుంది: ఉప ముఖ్యమత్రి భట్టివిక్రమార్క...

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్3: ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండలం కమలాపురంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. మీడియాతో భట్టి మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో కొద్ది రోజుల్లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. అంగన్ వాడీలో 3వ తరగతి వరకు ఏర్పాటు చేసి నాల్గో తరగతికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు పంపించే ఏర్పాటుకు నాంది పలికామని అన్నారు. ఇక నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు గేదెలు ఇచ్చి వారిని పరిశ్రమలో వాటా దారులుగా చేస్తామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఆర్థికమంత్రిగా బడ్జెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. నియోజకవర్గంలో మిగిలిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభిస్తామని మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

## తెలంగాణలో పలువురు ఐఎఎస్‌ల బదిలీ

- ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా టికె శ్రీదేవి

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్3: తెలంగాణలో మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. కమర్షియల్ ట్యాక్స్ శాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవిని షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది. సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ప్రస్తుతం ఈయన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఉదయ్ కుమార్‌ను మార్కెటింగ్ శాఖకు మార్చారు. ప్రియాంకను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా మార్చారు. ఈమె ఇప్పటి వరకు సూర్యపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉన్నారు. చంద్రశేఖర రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఆయన సహకార శాఖలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఈయన వరంగల్ వాణిజ్య పన్నుల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.




## పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్లే బీఆర్ఎస్ కొంప మునిగిందన్నారు. ధరణితో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా.. ఇంకా బీఆర్ఎస్ నేతలకు సిగ్గు రాలేదని విమర్శించారు. అసెంబ్లీలో నిస్సిగ్గుగా ఇంకా ధరణిని సమర్థించుకుంటున్నారని విమర్శించారు. రైతును రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగుచేసే వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే సాగుచేసే అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని మీ గుమ్మానికి చేరుస్తామని చెప్పారు. భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషకరమని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వెళు న్నారని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వీటి వల్ల భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని చెప్పారు. స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌డ్డి నాయకత్వంలో ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తుంటే కూడా జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని భూమాతగా మారుస్తామంటే అడ్డుతగులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా ప్రజలకు ఈరోజు చాలా శుభపరిణామం అని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారుల నిర్మాణానికి 97 కోట్లు మంజూరు చేశామన్నారు..త్వరలోనే ములుగులో స్థల సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు కూడా పల్లెలలో ఎలా క్రియేట్ చెయ్యాగలమో మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో చేస్తామన్నారు. ప్రభుత్వ బాధ్యతలు విస్మరించకుండా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉందని చెప్పారు. అశాస్త్రీయ బద్ధంగా మేడిగడ్డ బ్యారేజి కడితే కుంగిపోవడం ప్రజలంతా చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేసిందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సరికాదని చెప్పారు. అధికారు లను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు.అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేస్తామంటే ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని మండిపడ్డారు. ఈ రోజు కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులుగా చేర్చి మహిళలను లక్షాధికారులు చేయడానికి ప్రణాళికలు రూపొందిం చామని అన్నారు. ఎమ్మెల్యేలు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డారని అన్నారు. 200 పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మొట్టమొదటి పరిశ్రమకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఐటీ రంగ ఉద్యోగులు కూడా జిల్లాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు కావాలని కోరుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మించి భూపాలపల్లికి ఎకరాకు కూడ ఆనీరందించలేక పోయారని అన్నారు. ఈ జిల్లాలో ప్రాజెక్టులు ఉన్నా పనికిరాకుండా, ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ్ పడకుండా ఉన్నాయని అన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటుందా అని అన్నారు. పదేళ్ల పాటు చేయాల్సిన అరచకాలన్నీచేసి ఇప్పుడు కాంగ్రెస్ మంచి పనులు చేస్తుంటే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

## సిద్దిపేట జిల్లాలో అడుంగటుతున్న ప్రాజెక్టులు

- మిడ్ మానేరు నుంచి నీటిని పంపింగ్ చేయండి
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు హరీష్ రావు లేఖ



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్3: సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టులు అడుగంటిపోతున్నాయని, జలాశయాల్లో నీళు లేక, వర్షాలు రాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్‌రావు అన్నారు. పంటలు వేయాలా? వద్దా అనే అయోమయంలో రైతులు ఉన్నారని చెప్పారు. మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో ఆయా జలాశయాల్లో నీరు నిల్వ ఉన్నదని పేర్కొన్నారు. 'సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లు పూర్తిగా నీళ్ల లేక రిజర్వాయర్లు అడుగంటి పోయే పరిస్థితికి చేరుకున్నాయి. గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్‌లో 3.32 టీఎంసీల నీళ్లు ఉంటే ప్రస్తుతం 0.75 టీఎంసీలు, రంగనాయక సాగర్‌లో 2.38 టీఎంసీలకుగాను ప్రస్తుతం 0.67 టీఎంసీలు, మల్లన్నసాగర్‌లో 18 టీఎంసీలకుగాను ప్రస్తుతం 8.5 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్‌లో 10 టీఎంసీలకుగాను ప్రస్తుతం 4.5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఒకవైపు రిజర్వాయర్లలో నీళ్లు లేక, మరోవైపు వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంటలు వేయాలా వద్దా అనే అయోమయంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గి పోయింది. కాబట్టి రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానెర్ నుండి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లకు నీటిని పంపింగ్ చేసేలా ఇరిగేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని, అదేవిధంగా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీళ్లందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగం పక్షాన కోరుతున్నానని లేఖలో పేర్కొన్నారు.

## అసెంబ్లీలో కావాలనే రెచ్చగొట్టారు

- ఎమ్మెల్యే దానం నాగేందర్ వెల్లడి

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్3: అసెంబ్లీలో తనను కావాలని భారాస ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విమర్శించారు. హైదరాబాద్ ఆదర్శ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శాసనసభలో హైదరాబాద్ అభివృద్ధిపై తనకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు... భారాస ఎమ్మెల్యేలు ఆటంకం కలిగించారన్నారు. బయటకు చెప్పలేని పదాలతో దూషించారని ఆరోపించారు. వారు మాట్లాడింది మైక్‌లో రికార్డు కాలేదని పేర్కొన్నారు. సీఎంను, తనను కించపరిచే విధంగా మాట్లాడటం వల్లే సహనం కోల్పోయి ఆ వ్యాఖ్యలు చేశానని తెలిపారు. 'నేను చేసిన వ్యాఖ్యలు హైదరాబాద్ వాడుక భాషలోవే... అవి ఎవరికైనా బాధ కలిగిస్తే క్షమాపణ చెబుతున్నా. అధికారం కోల్పోవడం వల్ల భారాస నేతలు ఆవేదనతో రెచ్చగొట్టే వాఖ్యలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి వారు సభను సజావుగా జరగకుండా అడ్డంకులు సృష్టించారు. గత పదేళ్లుగా ఏనాడూ నా లాంటి వారికి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం రాలేదు. భారాస ఎమ్మెల్యేలు అభివృద్ధికి సహకరించి తమ పద్ధతిని మార్చుకోవాలి' దానం నాగేందర్ తెలిపారు.



# గుడుంబాను తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- మర్రికుంట తండాలో పోలీస్ దాడులు**

**- 3500లీ పానకం,30లీటర్ల గుడుంబా ధ్వంసం**

**- ఇద్దరిపై కేసు నమోదు: ఎస్సై రమేష్ బాబు**




**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్ట్3:** నెల్లికుదురు మండలంలోని మీట్య తండా గ్రామ పంచాయతీ శివారు మర్రికుంట తండాలో ఎస్సై రమేష్ బాబు ఆద్వర్యంలో శనివారం పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. నాటు సారాతయారీకి ఉపయోగపడే 3500లీటర్ల బెల్లం పానకం,30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు.ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపానకం,గుడుంబా తయారిదారులైన తండాకు చెందిన ఇద్దరిని గుర్తించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిషేదించిన గుడుంబాను తయారు చేసిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ బాబు హెచ్చరించారు.

# శ్రీ సీతారామచంద్రస్వామికి భక్తుల ప్రత్యేక పూజలు

**- శ్రీరామాలయంలో అన్నదానం**



**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్ట్3:** మరిపెడ పట్టణం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరాముడి జన్మనక్షత్ర పునర్వసు నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని సుదర్శన హెూమం,అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేకువజాము నుండే ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలతో,మధురమైన ఫల రసాలతోనూ అభిషేకాలు చేసి,విశిష్ట పూజలు నిర్వహించారు.అంతకుముందు భారీగా హాజరైన భక్తులతో బోనగిరి సత్యనారాయణ నేతృత్వంలో హనుమాన్ చాలీసా పఠించి,భజన గీతాలు ఆలపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గంట్ల రంగారెడ్డి,బోనగిరి సత్యనారాయణ,గంట్ల మహిపాల్ రెడ్డి,ఉల్లి శ్రీనివాస్, వెంపటి బుచ్చి రామయ్య,రూప్ లాల్,నగేష్,నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.ద

# బైండ్ల కులస్తులను “బి నుండి ఎ”గ్రూపుకు మార్చండి

**- ఎమ్మెల్యే మురళి నాయక్ వినతి**

**- బైండ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిలకర యాలద్రి**

**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్ట్3:** బైండ్ల కులస్తులను ఎస్సి వర్గీకరణలో భాగంగా బి గ్రూప్ నుండి ఎ గ్రూప్ కు మార్చాలని బైండ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిలకర యాలాద్రి కోరారు.శనివారం నెల్లికుదురు మండలంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ బైండ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఈ మధ్యకాలంలో సుప్రీంకోర్టులో ఏ,బి,సిడి వర్గీకరణ అనుకూలంగా తీర్పు ఇచ్చినందుకు బైండ్ల కులాన్ని గతంలో బీ కేటగిరీలో ఉండేది బి మార్చి బైండ్ల కులాన్ని ఎ గా మార్చినట్టు అయితే బైండ్ల కులంలో అక్షరాసులు తక్కువ నిరుపేదలు ఎక్కువ బైండ్ల కులం జనాభా కూడా తక్కువ ఇలాంటప్పుడు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్లో బిల్ చేయవలసిన అవసరం ఉందని అన్నారు.మార్చి తీర్మానం చేస్తే బైండ్ల కులానికి అన్ని రంగాలలో న్యాయం జరుగుతుందన్నారు.



# స్వచ్ఛదనం పచ్చదనంపై రైతు వేదికలో అవగాహనా కార్యక్రమం

**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్ట్3:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛదనం పచ్చదనం పై అవగాహనా కార్యక్రమం రైతు వేదిక దంతాలపల్లి లో జరిగింది.ఈ కార్యక్రమం 5వ తేది నుండి 9వ తేది వరకు ప్రతి గ్రామ పంచాయతీ లో నిర్వహించడం జరుగుతుంది.5వ తేదిన ర్యాలీ స్వయం సహాయక సంఘాలు యువజన వార్డు సభ్యులతో సమావేశం కంపోస్టు ఉత్పత్తి పారిశుధ్యమ్,వ్యక్తిగత పరిశుభ్రత ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన పాఠశాలలో వ్యాసరచన ప్రసంగం పోటీలు జరుగును అదేవిదంగా ప్లాస్టిక్ వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించుట 6వ తేదిన త్రాగునిటీ వనరులు క్లోరినేషన్,త్రాగునిటీ గురించి సూదురా నివాసలు బలహీనవర్గాల కాలనిల సందర్శన చేరువు కట్టపై సమావేశం.నీటి వనరుల గురించి 7 వ తేదిన నీరు నిలిచిపోయిన ప్రదేశాల గుంటలను నింపడం నీరు నిల్వ ఉండకుండా చేయడం రోడ్లను మెరుగు పరిచటానికి తడి మిశ్రమంతో రోలింగు ద్వారా గుంటలను నింపడం.8వ తేదిన ఆరోగ్యం,వీది కుక్కలపై అవగాహన దోమలు నివారించటానికి చర్యలు.9వ తేదిన డ్రై డే ఆక్టివిటీస్ అన్ని గృహాలు తమ ఇళ్లను శుభ్రం చేసుకోవడం సిసలు,టైర్లు, కాంటైనర్లలో నిజల్ను తొలగింపు వేక్టర్ మూలాలు తనిఖీ చేయడం.అన్ని ప్రభుత్వ సంస్థలు పాఠశాలలు, అంగన్వాడీలు,హాస్టలు,పీహెచ్ సి లు శుభ్రం చేయటం రోడ్డు పక్కన చనిపోయిన ఎండిపోయిన మొక్కలు తొలగించుట.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వీరన్న,డీటీ సృలత, ఎంఎన్ఓ శ్రీదేవి,ఎంపీడీఓ వివేక్ రామ్,ఎంపీవో అప్సర్ పాషా,ఏపీఎం



దివాకర్ రాయ్,ఎంఓఎస్ వాణి,అనూష, ఏపీఓ రామకృష్ణ,ఈజీఎస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి అక్షరంతో ప్రభుత్వ వైద్యులు ఎండి జనరల్ మెడిసిన్ బి.శంకర్ ముఖాముఖి

**తొలి అక్షరం/చెన్నరావుపేట(నర్సంపేట),ఆగస్ట్3:** తొలి అక్షరంలో వర్షాకాలం సీజన్ వ్యాధుల నివారణ చర్యలను స్వచ్ఛందంగా అందిస్తూ ప్రజలకు తెలిపాలని ఉద్దేశంతో నర్సంపేట ఏరియా ఆసుపత్రి వైద్యులు బి.శంకర్ (ఎండి జనరల్ మెడిసిన్) ప్రజలకు పలు సూచనలను తెలియజేయాడానికి ముందుకు వచ్చారు.

**ప్రశ్న: వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత ఎలా ఉండాలి?**

**డాక్టర్:** వర్షాకాలంలో ప్రభవిల్లే విషజ్వరాలు అధిక మవుతున్న వేళ ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాడిపడేసిన టైర్లలో, కొబ్బరి బోండాలలో,ప్లాస్టిక్ ఇలా నిరుపయోగంగా ఉండబడిన వస్తువులలో నీరు నిలువ లేకుండా చూడాలి.అవి అలానే ఉన్నట్లయితే వాటిల్లో దోమలు లార్వాలను ఉత్పత్తి చేసి వాటి ఆహార వేటలో మనుషుల రక్తాలని పీల్చే క్రమం వ్యాధులు సంక్రమణకు తెలియకుండానే చేస్తాయి తద్వారా రోగాలు అధిక మవుతాయి. ఇంటిచుట్టూ చెత్త చెదారం ఉండడటం వలన పాములు, తెల్లు వంటి విషపూరిత జీవాలు కూడా చేరుకోవచ్చు అవి కరిస్తే ప్రాణాంతకం కూడా.

**ప్రశ్న: వ్యక్తిగత శుభ్రత ఎలా ఉండాలి?**

**డాక్టర్:** వర్షాకాలంలో ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం.భోజనం చేసే ముందు చేతులను ఒకటికి రెండుసార్లు శుభ్రంగా హ్యాండ్ వాష్ లేదా , సబ్బుతో కడుకోవాలి ముఖ్యంగా చిన్నపిల్లలు ఎక్కువగా మట్టిలో ఆడుకుంటున్నటువంటి వేళ వాళ్ళ చేతుల్లో ఎన్నో హానికర బ్యాక్టీరియాలు ఆహారం తీసుకుని సందర్భంలో కడుపులోకి ప్రవేశించడం జరుగుతుంది తద్వారా అనారోగ్య పరిస్థితులకు గురికావాల్సి వస్తుంది.దోమలనుండి రక్షణ కొరకు దోమతెరలు,రాత్రివేళల్లో బయటకి వెళ్తే టూర్చిలైట్ , పాదరక్షలు వాడుకోవడం చాల ఉత్తమం.

**ప్రశ్న: ఆహారం,నీరు పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

**డాక్టర్:** ఈ వర్షాకాలంలో ఈగలు,దోమలు బయట చెత్త చెదారం మీద వాలి ఇంట్లో ఆహారం మరియు ఆహార పదార్థాల మీద వాలడం వలన వ్యాధులు వ్యాప్తిచేందుతాయి.కాబట్టి వీలైనంతవరకు ఆహారం, ఆహార పదార్థాల పైన మూతలు కప్పి ఉంచుకోవడం ఉత్తమం.అదేవిధంగా కూరగాయలను ఒకటికి రెండు సార్లు కడుక్కొని వాడుకోవడం చాలా మంచిది. ఉడికించిన వేడి వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి చల్లారిన పదార్థాలు, ఉదయం వండిన ఆహారం సాయంత్రం తీసుకోవడం సాయంత్రం వండిన ఆహారం ఉదయం తీసుకోవడం వంటివి చేయకూడదు.ఇంకొక విషయం ఏమిటంటే బయట ఈగలు,దోమలు వాలిన చిరు ఆహార పదార్థాలు ఈ వర్షాకాలం మొత్తం తీసుకోక పోవడం మంచిది.వాటిద్వారా డయేరియా వంటి సమస్యలు రావచ్చు. ఈ వర్షాకాలంలో అత్యంత కలుషితం అయ్యేది నీరు వీలైనంత వరకు నీటిని కాచి చల్లార్చి తాగే ప్రయత్నం చెయ్యడం మంచిది.

**ప్రశ్న: జ్వరాలు సోకితే ఏం చేయాలి?**

**డాక్టర్:** ఇది అత్యంత కీలకమైన అంశం... గ్రామాల్లో చాలామంది జ్వరాలు సోకగానే గ్రామీణ వైద్యుల మీద ఆధారపడతారు. ఒకటి లేదా రెండురోజుల్లో అక్కడి వైద్యంతో జ్వరాలు తగ్గిపోతే మంచిదే. కానీ మూడు రోజులైన తగ్గకుంటే వెంటనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, లేదా ప్రయివేటు ఆసుపత్రిలో అయినా తగిన వైద్యపరీక్షలు చేయించుకోని, వ్యాధి నిర్ధారణ చేసుకొని సరైన వైద్యం తీసుకోవాలి.లేదంటే అది



ప్రాణాలకే ప్రమాదం.ఈ అవగాహన లోపం వలన చాలామంది ప్రాణాలు కోల్పోవడం నన్ను ఎంతగానో కలిచివేసింది.

**ప్రశ్న: ఈ వర్షాకాలంలో గ్రామపంచాయితీ, మున్సిపల్ వారియొక్క భాద్యతలు ఏంటి?**

**డాక్టర్:** గ్రామపంచాయతీ, మున్సిపల్ వ్యవస్థల్లో కి మంచినీటిని సరఫరా చేసేటటువంటి బావులలో బ్లీచింగ్ పౌడర్ని కలపాలలి. నగరాలలో, గ్రామలలో నివసించేటువంటి ప్రజల ఇంటిముందు ఉండబడినటువంటి కాలువలో నీరు నిలువ లేకుండా, శుభ్రం చేయాలి.వాడవాడల్లో దోమల మందు కొట్టించాలి,విధి లైట్లు సరిగా ఉండేలా చూడాలి. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రామాలు చేపట్టాలి.ప్రధానంగా ఈ ప్రజల ప్రాణాలు తమ భాధ్యత అని అంతర్గతంగా భావించుకోవాలి.


# కాంగ్రెస్ పాలన ఉద్యోగ అభ్యర్థుల పట్ల స్వర్ణయుగం

**- ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- ఉద్యోగ క్యాలెండర్ విడుదలతో అమరవీరుల ఆశయం నెరవేర్చిన కాంగ్రెస్**

**- గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఒక తరం విద్యార్థుల జీవితం అంధకారం**

**- కేయూజెఏసి నాయకులు మంద విక్రమ్**



**తొలి అక్షరం/కేసముద్రం,ఆగస్ట్3:** అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బట్టి బట్టి విక్రమార్క ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కేయూ జాక్ విద్యార్థి నాయకులు మంద విక్రమ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అసెంబ్లీ వర్షాకాల సమావేశంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయడంపట్ల కాకతీయ యూనివర్సిటీ జేఏసీ విద్యార్థి నాయకులు మంద విక్రమ్ పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయడం చారిత్రక నిర్ణయం అని అన్నారు.ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులు ఇకనుండి జాబ్ క్యాలెండర్ ను దృష్టిలో ఉంచుకొని, ప్రిపేర్ అయితే సమయం వృథా కాకుండా ఉంటుందని అన్నారు.ఏ ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యేవారు ఆ ఉద్యోగానికి సరైన సమయం టైం టేబుల్ ప్రకారం నడుచుకుంటారన్నారు.దీంతో నిరుద్యోగ యువత విలువైన సమయం,డబ్బు వృథా కాకుండా ఒక ప్రణాళిక బద్ధంగా ఉద్యోగానికి తయారయ్యే అవకాశం ఉంటుందని అన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో సరైన ఉద్యోగ నోటిఫికేషన్ ప్రణాళిక లేక నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయని పేర్కొన్నారు. ఇచ్చిన ఉద్యోగాలు పేపర్ లీకులతో ఒక తరం విద్యావంతుల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో ఎంతోమంది జీవితాలు వెలుగు బాటలో నడిచే అవకాశం ఉందని అన్నారు.అలాగే అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం శుభ పరిణామమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అంటూ 100 రోజుల్లోనే వెంట వెంటనే 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు నిరుద్యోగులకు కాలయాపన చేయకుండా అందించిందని గతంలో ఒక ఉద్యోగ ప్రకటన చేసిందంటే ఉద్యోగ నియామకాలు సంవత్సరాల తరబడి టీవీ సీరియల్ ల సాగదీత ధోరణితో నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జాబ్ క్యాలండర్ విడుదలతో రాష్ట్ర యువత అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజాస్వామ్య సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)ఆగస్ట్3:** మూడు నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు లో 'న్యాయ అక్షరాస్యత శిబిరం' నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ జడ్జి,ఏఓ చిన్నగూడూర్,చిన్నగూడూర్ ఎస్సై ఝాన్సీ పాల్గొన్నారు.ఇందులో ముఖ్యంగా నూతన చట్టాలు, రైతు సంక్షేమ పథకాలు లాభాలు,వినియోగదరుల చట్టాలు,పలు అంశాలు,నకిలీ విత్తనాలు,సైబర్ నేరాలు,బాల్య వివాహాలు,మహిళా రక్షణ లాంటి అంశాలు ప్రాథమిక స్థాయి చట్టాన్ని తెలుసుకోవడం ద్వారా అన్యాయాలను మరింత సమర్థవంతంగా గుర్తించి సవాలు చేయవచ్చని అదేవిధంగా ఒక వ్యక్తి వారి అస్థిరమైన భావోద్వేగాలు ఇతరులతో విభేదాల కారణంగా విభేదాలలో పాల్గొనడం ద్వారా అతని లేదా ఆమె మనశ్శాంతిని కోల్పోకూడదు.అటువంటి అవకాశం ఉన్న చోట ఇరుపక్షాల మధ్య రాజీ ద్వారా కేసులను పరిష్కరించవచ్చని,పిటిషనర్లు కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా రాజీమార్గం ద్వారా కేసు పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు.వ్యక్తులు తమ తల్లిదండ్రులను గౌరవించాలని, మానవతా విలువలను కాపాడుకోవాలని,ఆస్తి కోసం తల్లిదండ్రులకు దూరం కాకూడదని న్యాయమూర్తులు పేర్కొన్నారు.వృద్ధులైన తల్లిదండ్రులను అనాథాశ్రమాలకు పంపడం వల్ల భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని గ్రహించాలని,చిన్నతనంలో చేసే చిన్న చిన్న పొరపాట్లు కోలుకోలేని పరిస్థితులకు దారితీస్తాయని,వారి పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ మరియు పలు అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీఎం పద్ధతి మార్చుకో...

**- మండల సమైక్య పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం**






**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్ట్3:** మయూరి మండల సమైక్య అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ని పద్ధతి మార్చుకో లేదంటే చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం స్థానిక మయూరి మండల సమైక్య 15వ వార్షిక సమావేశమునకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ను ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కాగా సమావేశ మందిరమునకు ఎమ్మెల్యే చేరుకోగా సమావేశ మందిరంలో ఏర్పాట్లపై అసహనం వ్యక్తం చేయాగా గతంలో కంటే విభిన్నంగా ఏర్పాట్లను చేయడంపై ఏపిఎం వరదయ్యను నిలదీశారు. సమావేశ మందిరంలో వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి డ్వాక్రా సంఘాల సభ్యులు సీసీలు, స్థానిక మీడియా వారికి కూడా కూర్చోవడానికి కనీస వసతులు కుర్చీలు లేకపోవడంపై ఎమ్మెల్యే మురళి నాయక్ ఏపిఎం పై అగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశాన్ని వాయిదా వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ....ఎమ్మెల్యే మురళి నాయక్ గత ఐదు రోజుల క్రితం మయూరి మండల సమైక్య 15 వార్షికోత్సవ ఆహ్వానాన్ని పురస్కరించుకొని రావడం జరిగిందని వచ్చిన అనంతరం ఇక్కడి అధికారులు ఎలాంటి వసతులు కల్పించకపోవడం మరింత బాధను కలిగించిందని విచారం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి వారి అభ్యున్నతికి పాటుపడే విధంగా అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగానే మహిళలను మరింత ఆర్థిక అభివృద్ధి దిశలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయడానికి మహిళలకు ఫ్రీ బస్సు పథకాన్ని ప్రవేశపెట్టగా కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయాలని దృఢ సంకల్పంతో ని ప్రభుత్వం ముందుకు పోతుందని ఇలాంటి సందర్భంలో మండలంలో మహిళా సమావేశాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఇలాంటి సందర్భంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ విధుల పట్ల తీసుకోవలసిన వసతులను విస్మరించడం చాలా బాధను కలిగించిందని,ఇటీవల నిర్వహించిన చట్టాలపై అవగాహన జూనియర్ సివిల్ జడ్జి న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్ల తగినంత ఏర్పాట్లు చేయకపోవడం అధికారులు చిత్తశుద్ధికి నిదర్శనమని తన దృష్టికి వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.నేడు జరిగినటువంటి మహిళా సమైక్య మందిరంలో ఏటీఎం తీరు చాలా దారుణమని ఒక నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే ఆహ్వానించడం పట్ల ఎలాంటి ఏర్పాటు చేయకపోవడం ఆ అధికారి చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు."వస్తే రా లేకపోతే లేదు" అనే విధంగా వ్యవహరించడం తగదని, త్వరలో మరొక సమావేశం పూర్తి వసతులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఆ సమావేశంలో మహిళా సంఘాలకు దశ దిశనిర్దేశితను సంఘాల అభివృద్ధిపై పూర్తిస్థాయి సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే మురళి నాయక్ వెల్లడించారు.ఇట్లాంటి అధికారులు మండల స్థాయిలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరించిన తీరుతో పద్ధతిమార్చుకోవాలని,లేనిచో అట్లాంటి అధికారులపై చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.ఈ విషయంపై ఎపిఎం వరదయ్యను వివరణ కోరగా మండల స్థాయిలో జరిగే సమావేశం మైనందున అలాంటి ఏర్పాటనే చేయడం జరిగిందని పై అధికారుల సూచన మేరకే ఇలాంటి వసతులు కల్పించడం జరిగిందని వివరణ ఇచ్చారు.

**మయూరి మండల సమైక్య రూటే సపరేటు:**

స్థానిక మయూరి మండల సమైక్య పనితీరుపై మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి డ్వాక్రా సంఘాల మహిళ లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో మహిళలకు ప్రభుత్వపరంగా అందించేటువంటి పావలా వడ్డీ, శ్రీనిధి వంటి పథకాలు తప్పుదారి పడుతున్నాయని,మహిళా సంఘాలకు పూర్తిస్థాయిలో అందించడంలో మహిళా సంఘాల్లో పనిచేసే వివిధ స్థాయిలో ఉన్నటువంటి అధికారులు అర్హులైన మహిళా సంఘాలకు అందించడంలో విఫలమైనారని ఆరోపణలు వస్తున్నాయి.సంబంధిత అధికారులు స్థానిక మయూరి మండల సమైక్య పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ వహించి అర్హులైన వారికి ప్రభుత్వ పరంగా వచ్చేటువంటి సంక్షేమ పథకాలను అందించాలని మహిళా సంఘాలు కోరుచున్నారు.



# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్‌లు, పెన్నుల పంపిణీ

**తొలిఅక్షరం/బయ్యారం,ఆగస్ట్3:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారం మండల పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మహబూబాబాద్ జిల్లా కమిటీ నోట్ బుక్స్,పెన్నులు,పలకలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన స్టేట్ లీగల్ అడ్వైజర్ రహీం పటేల్ మాట్లాడుతూ.... విద్యార్థులు ఒక లక్ష్యంగా తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ చైర్మన్ రాయల సురేష్, వైస్ చైర్మన్ దొంతు నర్సయ్య,జిల్లా కో-ఆర్డినేటర్ చిలకమారి గురుప్రసాద్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శంకర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మరణించిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం చేసిన తోటి మిత్రులు**

**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్ట్3:** ఇటీవల ప్రమాదవశాత్తూ చెట్టుపై నుండి క్రిందపడి మృతి చెందిన చీమల కేశవులు కుటుంబానికి అతని స్నేహితులు ఆర్థికసాయం చేసి అండగా నిలబడ్డారు. తమ తోటి మిత్రుడు అకస్మాత్తుగా మరణించడంతో అనాథగా మారిన కుటుంబానికి పద్నాలుగు వేల రూపాయలను మృతుని భార్య కుమారికి శనివారం అందించి మానవత్వం చాటుకున్నారు. భవిష్యత్తులోనూ కేశవులు కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**తొలి అక్షరం/బయ్యారం,ఆగస్ట్3:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని సంతులాల్ పోడ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నా ఎస్పీ తండా,ఎస్ఎన్ పురం,అంగన్వాడి కేంద్రంలో శనివారం జరిగిన తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్,ఎన్.కళావతి మాట్లాడుతూ..బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని అన్నారు.అలాగే తల్లిపాలు బిడ్డకు చాలా శ్రేయస్కరం అని అన్నారు.ప్రతి తల్లి తప్పకుండా పడుకోబెట్టుకొని పాలు ఇవ్వకూడదని అన్నారు. కూర్చొని మాత్రమే బిడ్డకు పాలు ఇవ్వాలి సూచించారు.బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లులకు తెలియజేయడమే ఈ తల్లిపాల వారోత్సవల ఉద్దేశం నవజాత శిశు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.అలాగే ప్రతిరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చి గర్భిణి, బాలింతలు,పాలు గుడ్లు ప్రతిరోజు తినాలని అదేవిధంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అంగన్వాడి కేంద్రం నుండి ఇచ్చినటువంటి ఎంటీఎఫ్ కచ్చితంగా ప్రతిరోజు 10 గ్రాములకు తగ్గకుండా తినిపించినట్లయితే ఆ బిడ్డ బరువు పెరుగుతారని అన్నారు.సీజనల్ వ్యాధులు వస్తున్నాయి కాబట్టి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నీళ్లు నిలవంచ రాదు, నీళ్లను వేడి చేసి చల్లార్చి ప్రతిరోజు తాగాలని ఆమె అన్నారు. అంగన్వాడీ టీచర్స్ ఎస్పీ తండా అంగన్వాడి టీచర్ స్వప్న,ఎస్ఎన్ పురం అంగన్వాడి సెంటర్ టీచర్స్,స్వాతి,వివో ఏ లలిత,ఏఎన్ఎం సుజాత,ఆశ వర్కర్లు రమణ,సుమలత,స్కూల్ టీచర్,బిక్షపతి గర్భిణీ, బాలింతలు,ప్రీ స్కూల్ పిల్లలు ఈ స్కూల్ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



---

# జనవికాససేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**తొలి అక్షర/నర్సింహులపేట,ఆగస్ట్3:** నర్సింహులపేట మండలంలోని పడమటిగూడెం గ్రామంలో జానవికాస సేవ సంస్థ ఆధ్వర్యంలో మెడికేర్ మల్టీ స్పెషల్టి హాస్పటల్ వారి సహకారంతో ఉచిత ఆరోగ్యశభిరాన్ని నిర్వహించడం జరిగింది.సెంటర్ మేనేజర్ సుకన్య మాట్లాడుతూ... గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వైద్యుని సంప్రదించాలని అన్నారు. వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతా పాటించాలి అన్నారు.వైద్య శిబిరములో 180 మంది వైద్య సేవలను వినియోగిచ్చుకున్నారు.వైద్యులు డాక్టర్ కోట నరేష్,ఎం.డి డైరెక్టర్ ఎన్.రాము,కిరణ్ సందీప్, రాధాకృష్ణ దేవి,నిఖిత రావడం అభినందనీయం అన్నారు.గ్రామ కార్యదర్శి శ్రీకాంత, ఉపేందర్, విల్లెజ్ లీడర్స్ చందభీ,నాగలక్ష్మి,వెంకన్న,దేవేందర్, కో ఆర్డినేటర్స్ గుగ్గిళ్ల స్వర్ణలత,గుగ్గిళ్ల స్వరూప రాణి, లీడర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి గీత కార్మికునికి పెన్షన్

**- వెంటనే మంజూరు చేయాలి**

**- కాటమయ్య రక్షణ కవచం పథకాన్ని మండలంలో వెంటనే ప్రారంభించాలి**

**- గ్రామ గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు గాడిపెల్లి రవీందర్ గౌడ్**

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్ట్3:** నూతన నర్సింహులపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాధవినీ శనివారం నర్సింహులపేట గ్రామ గౌడ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు గాడిపెల్లి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి,రాష్ట్రంలో సుమారు 5 లక్షల కుటుంబాలు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని వారి సంక్షేమానికై ప్రభుత్వం అమలు పరుస్తున్న గీత కార్మికుల పెన్షన్ మండల కేంద్రంలోనీ 50 సంవత్సరాలు పైబడిన గీత కార్మికుడికి అర్హులైన ప్రతి గీత కార్మికునికి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కాటమయ్య రక్షణ కవచం పథకాన్ని ఏటువంటి షరతులు లేకుండా నర్సింహులపేట మండలంలోనీ ప్రతి ఒక్క గీత కార్మికునికి వెంటనే అందజేయాలని మరి అదే విధంగా ప్రతిగీతా కార్మికునికి ద్విచక్ర వాహనాల పంపిణీ చేయాలని గ్రామ సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారినికి వినతి పత్రం సమర్పించి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమ్మెట మురళి,గుండగాని వెంకన్న, సమ్మెట నవీన్,యాసారపు మల్లికార్జున్,గండి ప్రభాకర్ పలువురు పాల్గొన్నారు.



# రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో బీజేపీ జండా ఎగరాలి

**- కేంద్రం అమలు చేస్తున్న పథకాలన్నీ వాడవాడకు తెలియజేయాలి**

**- కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్ ఉంటుంది**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య**





**తొలి అక్షరం/బయ్యారం,ఆగస్ట్3:** బయ్యారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాసాల నరేష్ యాదవ్ అధ్యక్షతన శనివారం బిజెపి పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి మానుకోట జిల్లా మాజీ అధ్యక్షులు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య హాజరై మాట్లాడుతూ..రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో కష్టపడి పనిచేయాలనీ, గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అంతేకాదు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ ఏజెన్సీ పల్లెలలో వాడవాడకు తెలియజేయాలని కార్యకర్తలకు తెలిపారు అలాగే కష్టపడి పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు భవిష్యత్ ఉంటుందని,పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్యపడోద్దని అన్నారు. అనంతరం బయ్యారం నూతన సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాయిని శ్రీను,చంద్రయ్య, ఫ్రేమ్,రాంబాబు,జెర్రిపోతుల శ్రీను, దూప్ సింగ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల కల ఫలించింది

**- సుప్రీం ఎస్సీ వర్గీకరణ తీర్పు పై హర్షం**

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు పడిశాల పర్షయ్య**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్ట్3:** గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ చేయాలని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎన్నో పోరాటాల కృషి ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువడించడం హర్షించదగ్గ విషయమని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు పడిశాల పర్షయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును వెలువరించిందనీ ఈ తీర్పు పై ఆయన హర్షం వ్యక్తం చేశారు.విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని,సుప్రీం కోర్టు తీర్పును పై సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో 'ముప్పై ఏళ్లుగా సాగిన ఉద్యమం విజయం సాధించరని, అన్యాయానికి గురైన వర్గాల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడుతుందనడానికి ఈ తీర్పు నిదర్శనం అన్నారు.ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పును వెలువరించిన న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ విజయం అమరులకు,ఉద్యమ మద్దతుదారులకు అంకితం అన్నారు.ఈ ప్రక్రియను ముందుకు నడిపించడంలో చొరవ చూపించిన ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతులు విద్యుత్ పొదుపు భద్రతలు పాటించాలి

**- విద్యుత్ శాఖ - పొలం బాట**

**- డివిజనల్ ఇంజనీర్ పెరుమళ్లపెల్లి విజయ్**



**తొలి అక్షరం/కేసముద్రం,ఆగస్ట్3:** కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్,సిఎండి,టిజిఎన్పిడిసిఎల్ ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ నియోజకవర్గం పరిధిలోని కేసముద్రం సెక్షన్ అమీనపురం గ్రామంలో శనివారం విద్యుత్ శాఖ -పొలంబాట కార్యక్రమాన్ని, రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. సుమారుగా 50 మంది రైతు సోదరులు, 15 వ్యవసాయ మహిళలు సోదరిమణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యుత్ శాఖ - పొలం బాట ముఖ్య ఉద్దేశాన్ని మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ పెరుమళ్లపెల్లి విజయ్ వివరిస్తూ....వంగిన స్తంభాలను సరి చేయడం,విరిగిన లేదా ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు మార్చడం,కిందకు వేలాడుతూ ప్రమాదకంగా ఉన్న లూజు లైన్ ను సరి చేయడం మొదలగునవి చేస్తామని తెలిపారు.అలాగే రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని అన్నారు. రైతులు భద్రత సూత్రాలను,విద్యుత్ పొదుపు పాటించాలని కోరారు.ముఖ్యంగా రైతులు తమ మోటార్స్ దగ్గర తగిన కెపాసిటీ కలిగిన కెపాసిటర్స్ ను వాడాలని సూచించారు.ప్రయోగాత్మకంగా వారికి కెపాసిటరును మోటర్ దగ్గర అమర్చి చూపించి తగ్గిన కరెంటు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడానికి ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమం గురించి రైతు సోదరులు హర్షం వ్యక్తం చేసి విద్యుత్ శాఖా పనితీరు పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.అలాగే రైతులు తమ సమస్యలను అధికారుల కు తెలిపారు. ఆ ప్రాంతంలో 3 ఒంగిన స్తంబాలని సరిచయటం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఈ విజయ్ కుమార్,అంబటి మహేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,దస్రు నాయక్ పిసిసి సభ్యులు,విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీనివాసులు,ఏఈ రాజు,ఇనుగుర్తి ఏఈ శశిధర్,సబ్ ఇంజనీర్ కరుణాకర్,ఉపేందర్ ఎల్ఐ,బోడ శ్రీను ఎల్ ఐ,ఐలేశ్వార్ ఎల్ఎం,విజయ్ ఏఎల్ఎం,కృష్ణ జెఎల్ ఎమ్,నరేష్ జెఎల్ఎం,విద్యుత్ శాఖ సిబ్బంది,రైతు సోదరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ వీడ్కోలు



తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్ట్3: నర్సింహులపేట మండల కేంద్రంలోని గోల్ బోడ్కా తండ గ్రామ పంచాయతీ పరిధిలోని బోడ్కా తండ ప్రాథమికోన్నత పాఠశాల,గోల్ తండ ప్రాథమిక పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు మహిపాల్ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిఆర్టియు మండల అధ్యక్షులు ఎర్ర పూర్ణ చందర్ వీడ్కోలు పొందుతున్న టీచర్ లు ఉపేందర్, శ్రీనివాస్,రజిత,రైజ్వన లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగి జీవితంలో బదిలీ తప్పనిసరి అని ఉపాధ్యాయులు గా చేసిన కృషిని కొనియాడారు. మారుమూల ప్రాంతాల్లో ఒక్క విద్యార్థి కూడా చదువు కు దూరం కాకుడాదని ప్రతీ రోజు పాఠశాలకు పంపాలని తండ వాసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కొండా సంజీవ,కరుణాకర్ రెడ్డి,కల్పన,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ తీజోరి,సీఆర్పీ లు శేషుకుమార్,రవి,పంచాయతీ కార్యదర్శి సుధాకర్, అంగన్వాడీ టీచర్ లు సునీత,కాంతి,బాలి,తండా ప్రజలు పాల్గొన్నారు.


# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



తొలి అక్షరం/కేసముద్రం,ఆగస్ట్3: కేసముద్రం మండలంలోని కోరుకొండ పల్లి శివారు మేగ్య తండా,మహమూద్ పట్నం శివారు కాలనీ తండా లో శనివారం ఎస్సై మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలు పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ దాడుల్లో 300 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేసి 20 లీటర్లు గుడుంబాస్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.గుట్కా,గుడుంబా విక్రయాలు జరిపితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రావణ మాసోత్సవములు

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్3: స్థానిక శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానము నర్సంపేట గ్రామంలో సమస్త ప్రజానీకం మహిళా మణులకు సౌబాగ్యము కోసమై ఉపవాసాది వ్రతాదికములు,భక్తి తో మహిళలకు ఇష్టమైన మాసము ఈ శుభ శ్రావణ మాసము ఈ సందర్బంగా ఆలయ అర్చకులు ముడుంబై.రామానుజ చార్య ఒక ప్రకటనలో మహెూత్సవ వేడుకలు మొదటివారంఈ నెల 7న గురువారం ఆండాళ్ తిరునక్షత్ర మహెూత్సవ కార్యక్రమం, 11వ తేదిన సప్తమి ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ సుదర్శన నరసింహ మహాయాగం ఈ రోజున నరసింహ భగవానుడి జన్మ నక్షత్ర స్వాతి నక్షత్ర ప్రయుక్త నరసింహ యాగం జరుపబడును.విద్యా ఉద్యోగం ఉద్యోగ అభివృద్ధి వ్యాపారం వివాహం సంతానం కోరుకుంటున్న భక్తులు ఈ యాగం లో భాగస్వాములై మీ కోరికలు తీర్చుకొనవలసినదిగా కోరారు.16వ తేదిన రెండవ శుక్రవార సామూహిక వరలక్ష్మీ వ్రతములు జరుపబడునని తెలిపారు.17వ తేదిన శనివారం ఉదయం 9 గంటలకు శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం అదేవిధంగా24వ తేదిన శనివారం ఉదయం 10 గంటల నుండి స్వామి వారికి లక్ష పుష్పార్చన జరుపబడునని అన్నారు.27వ తేదిన బుధవారం రోజున సాయంత్రం 8 గంటలకు శ్రీకృష్ణ జన్మాష్టమి గోకులాష్టమి మహెూత్సవం జరుపబడును, కావున ఇట్టి కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయగలరని అర్చకులు రామానుజా చార్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ ఎర్ర.జగన్మోహన్ రెడ్డి,కమిటీ బృందం దుబ్బా రమేష్,వేంశెట్టి శ్రీనివాసు, సింగరకొండ రవీందర్,రామగోని సుధాకర్,బాల్నే సర్వేషం పాల్గొన్నారు.



# రైతు శ్రేయస్ కోరకు ఇందిరమ్మ రాజ్యం కట్టుబడి ఉంది

**- రుణమాఫీకి 31 వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నాం - గత పాలక ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రం అప్పుల్లో ఉంది - రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్3: రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ సుమారు 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మండల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 101 చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇందిరమ్మ రాజ్యం ఏర్పడ్డాక ప్రభుత్వంపై వరుణ దేవుడి కూడా కనికరించాడని సుమారు రెండు సంవత్సరాలుగా సాగర్ ఆయకట్టుకు నీళ్లు లేవని ఇందిరమ్మ రాజ్యం సాధించిన తర్వాత శ్రీశైలం పూర్తిస్థాయిలో నిండగా ప్రాజెక్టు పది గేట్లు వదిలే దిగువకు నీళ్లు వదలడంతో ఆ నీరు నాగార్జునసాగర్ కు చేరుతుంది.వచ్చిన నేటిని సాగర్ ఎడమ



కాలువకు నీళ్లు వదలడంతో ఈ ప్రాంత రైతులకు నీళ్లు అందించాలని పాత కాలువకు నీళ్లు వదిలి ఇప్పుడు తిరుమలాయపాలెం మండలానికి భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా కూసుమంచి ఎర్రగడ్డ తండా వద్ద మోటార్ ఆన్ చేసి వచ్చామని తెలిపారు రాజ్యంలో పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని ఆరుగారంటీల్లో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు పూర్తిగా అమలు చేశామని తెలిపారు.గత ప్రభుత్వ పాలనలో సుమారు 7 లక్షల కోట్ల రూపాయలు వృధా అయ్యిందని కానీ ఏ ఒక్క గ్రామ పంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు ఇంద్రమ్మ రాజ్యం లో అలాంటి వాటికి తావుండదని గ్రామాల అభివృద్ధికి అతి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో విచ్చలవిడిగా భూములు కొల్లగొట్టారని దేశంలో ఉన్న 18 రాష్ట్రాల్లో ఉండే రెవిన్యూ చట్టాలను పరిశీలించి ఒక రోల్ మోడల్ చట్టాన్ని తీసుకురాబోతున్నాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో గణేష్, తహసిల్దార్ పివి రామకృష్ణ,ఎంపీడీవో ఎస్.కె సిలార్, ఎంపీఓ సూర్యనారాయణ,ఇరిగేషన్ డిఈ బాణాల రమేష్ రెడ్డి,ఏవో సీతారాంరెడ్డి, ఏపీఎం అలివేలు మంగ, ఏపీవో నరసింహారావు, తాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ బానోత్ లక్ష్మణ్ సిడిపిఓ రత్నకుమారి,కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, రామసహాయం నరేష్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, న్యాయవాది రామ సహాయం అరవింద్ రెడ్డి షేక్ సైఫుద్దీన్, మిరియాల విక్రం రెడ్డి,వెన్నం సుధాకర్ రెడ్డి,పోట్ల కిరణ్,సిరిగద్దె ఉపేందర్,గుగ్గిళ్ళ అంబేద్కర్,తాటికొండ కిరణ్,దూదిమెట్ల వెంకట్,షేక్నజీర్,భూక్య సిమ్లా,భూక్య కోటిలు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం హర్షించదగ్గ విషయం

**- మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రం రెడ్డి**



తొలి అక్షరం/తిరుమలాయపాలెం, ఆగస్ట్3: ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలో నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ను ఆవిష్కరించి నిరుద్యోగుల కళ్ళల్లో ఆనందాలను నింపిన సందర్భంగా మిర్యాల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బి ఆర్ యస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నోటిఫికేషన్ లు ఇవ్వకండా, అరకొర ఇచ్చిన నోటిఫికేషన్ లకు పేపర్ లికేజీలు చేస్తూ నిరుద్యోగులకు తీవ్ర నిరాశ కలగచేసి అనేకమంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణం అయింది. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రధానంగా నేడు నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ అసెంబ్లీ లో ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇరవై రకాల డిపార్ట్మెంట్ లకు సంబంధించిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నా నిబద్ధత ఎంతో హర్షించదగిన విషయమని కాక రమేష్ కొనియాడారు. ఇప్పటికే నిరుద్యోగులకు వైద్య,విద్య,పోలీసు శాఖలో నోటిఫికేషన్ లు విడుదల చేసి పరీక్షలు సజావుగా నిర్వహిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తూ నిరుద్యోగుల పక్షాన అండగా నిలబడి ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సిఎం ఆర్థిక శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రమ్ రెడ్డి కి వెన్నం సుధాకర్ రెడ్డి,పాదిలి ప్రేమ్ కుమార్,వల్లోజు శ్రీధర్ లు ధన్యవాదాలు తెలిపారు.

# బీరోలు గ్రామ సమస్యలపై పొంగులేటి ప్రసాద్ రెడ్డికి గ్రామస్తుల వినతి



తొలిఅక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్3: గత పాలకుల నిర్లక్ష్యం వల్ల బీరోలు గ్రామ పంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదు గ్రామంలో ఎన్నో మౌలిక సదుపాయాలు నెలకొల్పించిన గత పాలకులు గ్రామాన్ని నిర్లక్ష్యంగా వదిలేశారు. బీరోలు గ్రామవాసి మండల కాంగ్రెస్ నాయకులు మిర్యాల విక్రమ్ రెడ్డి మరికొందరు పొంగులేటి క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగిలేటి ప్రసాద్ రెడ్డి ని కలిశారు. సమస్యలతో కూడుకున్న వినతిపత్రాన్ని ఆయనకు అందించారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందు వెళ్తుందని పాలేరు ఎమ్మెల్యే రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు గ్రామపంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామాన్ని అన్ని విధాల మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి వినతి పత్రం అందించారు ఆయన సానుకూలంగా స్పందించి గ్రామ సమస్యలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రమ్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు మిర్యాల విక్రం రెడ్డి,వెన్నం సుధాకర్ రెడ్డి,పొదిల ప్రేమ్ కుమార్,వల్లోజు శ్రీధర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- 6 గ్యారంటీల అమలుకై దశలవారి ఆందోళనలు**

**- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాప్రందా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి**



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), ఆగస్ట్3: రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాప్రందా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలు నేడు విడుదల చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ముఖ్యమైన 6 గ్యారంటీ లా అమలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యాన్ని వహి స్తుందని అన్నారు. పార్టీ ఫిరాయింపుల కోసం గత పాలకులపై తీవ్ర విమర్శలు చేయడం కోసం కాలాన్ని వృధా చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా గత 12 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని దాని ఆధారంగా రావలసిన సంక్షేమ సబ్సిడీలను కోల్పోతున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన నూతన రేషన్ కార్డులు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఉన్నవారికి పది లక్షల ప్రభుత్వ ఆర్థిక సహాయం చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్రూమ్స్ పేరుతో ప్రజలను ఊరించి చివరికి తీవ్ర నిరుత్సాహానికి గురి చేసిందని నేటి ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రైతు రుణమాఫీ లో అనేక లోపాలు ఉండి రెండు విడతలలో కూడా అర్హులైన వారికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. పెట్టుబడి సహాయం వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మీ డిమాండ్ల పరిష్కారానికి ఆగస్టు 8న జిల్లా కలెక్టరేట్ల ముట్టడి ఆగస్టు 21న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామని దీనిలో ఆయా వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి భాస్కర్ రెడ్డి,సహాయ కార్యదర్శి ఫైండ్ల యాకయ్య,పివైఎల్ నాయకులు సురేందర్ రెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన తెలంగాణ మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ




తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్ట్3: ఎస్సీ వర్గీకరణ తీర్పును పునర్ పరిశీలించాలని కోరుతూ విజ్ఞాపన పత్రం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి అందించారు.ఖమ్మం జిల్లా తెలంగాణ మాల మహానాడు సంఘానికి చెందిన గుంతేటి వీరభద్రం లింగాల రవికుమార్ ముడుసు జాకోబ్ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదని క్రితంలో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అదే సుప్రీంకోర్టు 2004లో ఇచ్చిన తీర్పును కాదని ఈరోజు రాష్ట్రాలకు ఎస్సీ,ఎస్టీ ఏ,బిసి,డి ల వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పునిచ్చింది ఇట్టి తీర్పు రెండు నాలుకుల ధోరణిగా ఉందని అధికార వర్గానికి అండగా ఇచ్చిన తీర్పులుగా ఉంది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కి బంగం కలిగించే విధంగా ఈ తీర్పు ఉంది.ఆది కాలములో విడి విడిగా ఉన్న ఎస్సీ కులాలను చదువుకు,నీటికీ,బడికి అంటరానితనం పేరుతో ఊరికి బయట నివసించే ఈ జాతులను సమిష్టిగా ఉండేందుకు షెడ్యూల్ క్యాస్ట్ పేరుతో ఒక దగ్గరకు తీసుకువచ్చి భారత రాజ్యాంగంలో పొందుపరిచారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.అలాగే ఎస్టిలైన ఆదివాసులను పై విధముగానే నివసిస్తున్న వారిని ఆర్టికల్ 342 ప్రకారం సమిష్టిగా జీవించేటట్లు ఏర్పాటు జరిగింది.కాబట్టి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు ఏబిసిడిలుగా వర్గీకరించే హక్కు ఒక పార్లమెంటుకు తప్ప సుప్రీం కోర్టుకు లేదని మనవి చేస్తు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఎలాంటి కులగనన జరగకుండా నేనే వర్గీకరణ చేస్తానని బాధ్యతారహితంగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తన మాట వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాం అంటూ బట్టి విక్రమార్క ని కలిసి ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు ఉపాధ్యక్షుడు కర్నే రాములు వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ పాలపాటి మిన్ను ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు ఎర్ర గంగాధర్ ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేర మల్లయ్య ఉపాధ్యక్షుడు తలారి రాధాకృష్ణ గాదరి బాబు కొరివి భాస్కర్ కరాటే వేణు చిరంజీవి బిందె రమేష్ జానకి రాములు మోచర్ల చంద్రశేఖర్ నాతో పాటు జిల్లా కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఎస్సీ కులాలకి వర్గీకరణ విజయం

**-శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్**

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్3:ఎస్సీ కులాల వర్గీకరణ విజయం సాధించింది సందర్భంగా మహారాష్ట్ర ముంబై కాల్వ లో శ్రీరామాంజనేయ దళ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ..... ఎస్సీ ఉప కులాల గురించి పోరాడుతున్న వీరుడు మందకృష్ణ మాదిగ అభివృద్ధి చేసే నాయకుడు అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.వాళ్లకి అభివందనాలు తెలియజేశారు.30 సంవత్సరాల నుండి వీరుడు మందకృష్ణ మాదిగ పోరాడి ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుని సాధించిన నాయకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ సెక్రటరీ పేర్ల వీరస్వామి,సంఘం కార్యకర్తలు, కల్వ కుల పెద్ద మనుషులు,బాలకాలు తదితరులు పాల్గొన్నారు.



## ఏకశిలలో ముందస్తు స్నేహితుల దినోత్సవ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా ఏకశిల విద్య సంస్థల అధినేత డాక్టర్ శ్రీ తిరుపతి రెడ్డి**













**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్ట్3:** మంచి స్నేహితులని సంపాదించుకోవాలని ఏకశిల విద్య సంస్థల అధినేత డాక్టర్ శ్రీ తిరుపతి రెడ్డి అన్నారు.శనివారం ఐనవోలు మండలం ఖమ్మం హైవెలోని ఏకశిల సిబిఎస్ఈ అండ్ స్టేట్ స్కూల్ నందు సుమారు రెండు వేల మందితో ముందస్తు స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు ఏకశిల ప్రిన్సిపాల్ ఎండి బాబా సార్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏకశిల విద్య సంస్థల అధినేత డాక్టర్ శ్రీ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..కరోనా వినయ తాండవం తర్వాత స్నేహం మరింత పెరిగిందని ఫ్రెండ్ షిప్ డే ప్రత్యేకతను విద్యార్థులకు వివరించి ఇది అందరూ ప్రేమాభిమానాలతో జరుపుకునే పండుగనీ అన్నారు.మానవాళిని మంచి మనసులతో మమేకం చేయటమే ఈ పండుగ లక్ష్యమన్నారు.మానసిక ఆరోగ్యం ఆనంద జీవనం కేవలం స్నేహంతోనే సాధ్యమని ఏకశిలా చైర్మన్ స్నేహితులని గుర్తు చేసుకున్నారు.అనంతరం ఏకశిల ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల పెద్దల్ని ఆహ్వానించి నిర్వహణ సంస్థలలో అనేక మొక్కలు నాటి ఈ క్షణం నుండి మొక్కలు కూడా ఈ బెస్ట్ ఫ్రెండ్స్ అనే ప్ల కార్డ్ చూపిస్తూ మొక్కల్ని రక్షించమని చెట్లను కొట్టకుండా కాపాడుతామని ప్రమాణం చేశారు. ప్రకృతితో స్నేహిస్తామని ప్రకృతి మా ప్రాణ నేస్తమని వాగ్దానాలు చేశారు.అటు పిమ్మట చిన్నారి బాల బాలికలు రాబోయే తరానికి కాబోయే నేస్తమాలని ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కునూరు రవి కిరణ్, స్టాఫ్ ఇన్ చార్జీలు,పాలకుర్తి నరేష్, రాజారపు రాకేష్,కందిక రాజు,ప్రేమ్ ఉపాధ్యాయుని, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల వర్గీకరణ తీర్పుకి సుప్రీంకోర్టు ధర్మాసనానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్3:** షెడ్యూల్ కులాల వర్గీకరణ గురించి గత 30 సంవత్సరాల నుండి నిరంతరముగా పోరాటం చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులైన మందకృష్ణ మాదిగ మంద కృష్ణ కి,అనుబంధ సంఘాలకు ఈ ఉద్యమంలో పాల్గొన్న బేడ బుడగ జంగాల వారికి కూడా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర మరియు అఖిల భారత బేడ బుడగ జంగాల వెల్ఫేర్ ఫెడరేషన్ బేడ బుడగ జంగం,ఉప కులాల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేయు చున్నాము.భారతదేశ సర్వోన్నత సుప్రీంకోర్టు ధర్మాసనం మాదిగ దండోరా,బేడ బుడగ జంగాల అనుబంద సంఘాలు షెడ్యూల్ కులాల ఏబిసిడి వర్గీకరణ కావాలని ఉద్యమం మొదలుచేసి సుదీర్ఘమైన ఉద్యమంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయి జైళ్ల పాలైన అనేక సందర్భాలు యావత్ భారత దేశ దళిత ప్రజలందరికీ తెలిసినదే, ఉద్యమం మొదలు పెట్టిన నాటి నుండి నేటి వరకు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో చర్చ నడుస్తూనే ఉన్నది, పోరాట పలితంగా నేడు మాదిగ, బేడ బుడగ జంగం దాని ఉపకులాల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ధర్మాసనం సుదీర్ఘమైన విచారణ చేసి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని చెప్పడం హర్షనీయం.మాదిగ, బేడ బుడగ జంగం ఉప కులాల ప్రజల చిరకాల కోరిక నెరవేరినది.దానిని అనుసరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశం సాక్షిగా దేశంలోనే మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రం ఏబీసీడీ ఎస్సీ వర్గీకరణ అమలు చేయగలమని ప్రకటించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.అట్లాగే భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయుటకు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా మరియు ఆల్ ఇండియా వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్షులుగా డిమాండ్ చేస్తూ..ముఖ్యంగా సర్వోన్నత న్యాయస్థానంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎస్సీ వర్గీకరణ గురించి బలముగా వాదనలు వినిపించినందుకు భారత ప్రభుత్వ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, హెూం శాఖ మాత్యులు గౌరవ అమిత్ షా కి అత్యున్నత న్యాయ స్థానంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు నిరంతరము కృషిచేసి ఎస్సీ మాదిగ దాని ఉప కులాలకు న్యాయం చేసిన మంద కృష్ణ మాదిగ కి యావత్ భారత బేడ బుడగ జంగాల తరఫున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేయడమైనది. డాక్టర్ చింతల యాదగిరి,ఆల్ ఇండియా జంగాల వెల్ఫేర్ర్పిటేషన్ అధ్యక్షులు చిత్తారి అనంతయ్య, అధ్యక్షులు అఖిల భారత బేడ బుడగ జంగాల లాయర్స్ అసోసియేషన్ సిరిగిరి కత్తి నరసయ్య, పొలిటికల్ అధ్యక్షులు కడమంచి ముత్తయ్య, గౌరవ అధ్యక్షులు,డాక్టర్ విభూతి వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ నరుకుటి గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ విభూది కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ లు వారి అభిప్రాయాలను తెలియజేశారు.



# సోషల్ మీడియా ట్రోల్స్ పట్టించుకోను

**- మనసులో మాట చెప్పిన బ్యూటీ జాన్వీ**



తనపై ప్రముఖ సోషల్ మీడియా వెబ్‌సైట్ రెడిట్‌లో వచ్చే ట్రోల్స్ గురించి తన సోదరి చెప్పేవరకు తెలియదని బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ అన్నారు. తాజా చిత్రం 'ఉలఝ్' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వీటిపై స్పందించారు. 'నాకు సోషల్ మీడియా అంటే భయం. దానికి దూరంగా ఉంటాను. 'రెడిట్‌లో చాలా మంది నిన్ను ట్రోల్ చేస్తున్నారు అక్క' అని ఖుషీ చెప్పే వరకు నాకు తెలియదు. వాటిని చూశాక ఎలా స్పందించాలో అర్థంకాలేదు. అందులో దారుణమైన ట్రోల్స్ కూడా ఉన్నాయి. వాటిని నేను పట్టించుకోను' అని చెప్పారు.గతంలోనూ జాన్వీ ఆన్‌లైన్ వేదికగా స్టార్ కిడ్స్ ఎదుర్కొంటున్న విమర్శలపై పలుసార్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సామాజిక మాధ్యమాల్లో వచ్చే విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, సోషల్‌మీడియా కల్చర్ అది. నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. ఆ కామెంట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఒక విషయంలో ఈరోజు పొగిడిన వాళ్లే.. రేపు తిడతారు. మనకు తెలియని వాళ్లు ఏదో అన్నారని ఇంట్లో కూర్చొని ఏడవడం ఎందుకు' అని అన్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ 'ఉలఝ్' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా తెరకెక్కించారు. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రలు పోషించారు.



# మా రెమ్యూనరేషన్ కాదు..హీరోలను అడగండి

బాలీవుడ్ అగ్ర నటులు అజయ్ దేవగణ్, టబు ప్రధాన పాత్రల్లో నటించిన ప్రేమకథా చిత్రం 'ఔర్ మే కహా దమ్ థా'. ఈ సినిమాకు నీరజ్ పాండే దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే రీసెంట్‌గా ఈ సినిమా ప్రమోషన్‌లో పాల్గోన్న టబు పారితోషికం వ్యత్యాసాలపై గట్టిగా స్పందించింది. ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక రిపోర్టర్ ఈ సినిమాకు మీ రెమ్యూనరేషన్ ఎంత అని అడుగుతాడు. దీనిపై స్పందించిన టబు ప్రతిసారి ఈ ప్రశ్నను హీరోయినులను మాత్రామే ఎందుకు అడుగుతారు. నిర్మాతలను అడగవ చ్చు కదా! అలాగే మీకు మాత్రమే ఎందుకు ఎక్కువ రెమ్యూనరేషన్ ఇస్తున్నారు అంటూ హీరోలను కూడా అడగవచ్చు కదా? ఇలా మీరు అడిగితే ఇలాంటి విషయంలో ఎన్నో మార్పులు వస్తాయి అని టబు తెలిపారు. రీసెంట్‌గా బాలీవుడ్‌లో క్రూ అనే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. కరీనా కపూర్, టబు, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం రూ.100 కోట్ల వసుళ్లను రాబట్టింది. మరోవైపు ఇప్పటికే అజయ్‌తో కలిసి టబు హిందీ 'దృశ్యం'తో పాటు దే దే ప్యార్ దే సినిమాలో నటించారు. ఇక 'ఔర్ మే కహా దమ్ థా' చిత్రంలో వీరి కాంబో రిపీట్ అవుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చిన్న వయసు నుంచే ఇష్టాన్ని పెంచుకున్న కృష్ణ(అజయ్), వసుధ (టబు)లు ఒకరంటే ఒకరికి ప్రాణం ఉండి ఎందుకు విడిపోయారు? మళ్లీ తిరిగి కలిశారా? లేదా? విడిపోయిన తర్వాత వారి జీవితాల్లో వచ్చిన మార్పులు ఏమిటి? అనే ఆసక్తికర అంశాలతో ఈ చిత్రం తెరకెక్కింది.

# రాజమౌళి..లెజెండ్ డైరెక్టర్




**- ప్రముఖుల అభినందనలు**

రాజమౌళి వ్యక్తిగత, సినీ కెరీర్‌పై ఇటీవల దిగ్గజ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'మోడ్రన్ మాస్టర్స్'టైటిల్‌తో ఓ డాక్యుమెంటరీ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. రాఘవ్ ఖన్నా దీనిని రూపొందించారు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో రాజమౌళి వ్యక్తిగత జీవితాన్ని, సినిమాల రూపకల్పన వెనుక జరిగిన మేకింగ్ విషయాలను చూపించారు. రాజమౌళితోపాటు వారి ఫ్యామిలీ మెంబర్స్, హీరోలైన ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, రానాలతో జక్కన్నతో వర్క్ ఎక్స్ పీరియన్స్‌ను చూపించారు. 'మగధీర' గురించి రామ్ చరణ్, తన స్టూడెంట్ నెం.1, సింహాద్రి గురించి ఎన్టీఆర్ ఆసక్తికరమైన సంగతులు చెప్పుకొచ్చారు. సినిమాల పరంగా రాజమౌళి ఫ్యామిలీ బ్యాగ్రౌండ్.. దర్శకుడిగా అతని కెరీర్ ఎలా ప్రారంభమైందనేది మొదలు సినిమాలకు ఏ ఫిల్మ్ బై ఎస్. ఎస్. రాజమౌళి అనే ట్యాగ్‌లైన్ పెట్టే స్థాయి వరకు ఎలా ఎదిగారనే విషయాలను రాజమౌళి చెప్పుకొచ్చారు. అలానే రాజమౌళి తనను ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన 'బాహుబలి' సినిమా, అందులోని పాత్రల గురించి మాట్లాడారు. ఈ సినిమా రిలీజ్ రోజు ఎ÷–లాప్ టాక్ రావడం, కట్టప్ప క్యారెక్టర్‌ను తక్కువగా చూపించడం వంటి విషయాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అన్నింటిని మించి 'సింహాద్రి' సినిమా చూసి చిరంజీవి రాజమౌళి దర్శకత్వ ప్రతిభకు థ్రిల్ అయ్యారని రామ్ చరణ్ చెప్పటం హాట్ టాపిక్ అయింది. అలాగే రాజమౌళితో వర్క్ చూశాక ఆయన సినిమాలో చేసేందుకు ఎంత పెద్ద హాలీవుడ్ నటుడైనా కాదనలేరని.. అంత గౌరవం రాజమౌళి పొందారని జేమ్స్ కెమోరూన్ కామెంట్స్ చేశారు. జో రుస్సో మాట్లాడుతూ 'ఆర్ఆర్ఆర్' సినిమాను చూసి సినీ ప్రపంచం విస్తుపోయిందని, దర్శకుడిగా రాజమౌళి పొటెన్షియల్ ప్రపంచవ్యాప్తంగా తెలిసిందన్నారు. హాలీవుడ్ నిర్మాతలు రాజమౌళితో సినిమాలు చేసేందుకు ముందుకొచ్చారాని, కానీ రాజమౌళి హాలీవుడ్‌కు వస్తారా? లేక ఇలానే తన వర్క్‌ను కంటిన్యూ చేస్తారా అనేది ఆయన ఇష్టమని రూసో అన్నారు.